ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 19 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5



2

## మంత్రి పర్యటన నేపథ్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ

# రైతుల భూములకు శాశ్వత పరిష్కారం కోసమే

# భూ భారతి చట్టం



**రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి**
**ఏప్రి ల్ 14న భూ భారతి చట్టం అమలుకు శ్రీకారం**
**పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం**
**రైతు, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం**
**పార్ట్ బికి సంబంధించి శాశ్వత పరిష్కారానికి కృషి**
**జిల్లాలో ఒక్క మండలాన్ని పైలె ట్ ప్రాజెక్టుగా ఎంపిక**
**త్వరలో ఆదార్ లాగే భూధార్ నెంబర్**
**భూ భారతి చట్టం అందరికీ ఉపయోగపడేలా రూపొందించాం**
**రాష్ట్ర రెవెన్యు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** రైతు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చ ట్టం రూపొందించడం జరి గిందని, పేద రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని ధరణి వల్ల అనేకమంది పేద రైతులు నిండా మునిగారని రైతుల సంక్షేమం కోసం సుదీర్ఘకాలంగా సమీక్షించి పరిశీలించి ఈ భూ భారతి చట్టాన్ని తీసుకు రావ డం జరిగిందని తెలంగాణ రా ష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక ధరణి వలే నష్టపోయే పరిస్థితి ఇక నుండి రైతులకు లేదని భూ భారతి వల్ల రైతులందరికీ మే లు జరుగుతుందని అన్నారు. రైతులకు ..మిగతా 2లో

## ఏలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు శుక్ర వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రా నికి వచ్చిన రెవిన్యూ శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఇంచార్జి మంత్రి సీతక్క ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప లు ప్రారంభోత్సవ కార్యక్రమా లలో పాల్గొన్నారు. మావల** ..మిగతా 2లో



## భూభారతి చట్టం వల్ల పేద రైతులకు

# ఎంతో మేలు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
**పూసాయి గ్రామం భూభారతి అవగాహన సదస్సులో**
**ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



2

# రైతుల భూములకు శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి చ ట్టం

మొదటి పేజీ తరువాయి...

న్యాయం చేకూర్చి పె ట్టాలన్న సదుద్దేశం తోనే ఈ ప థకాన్ని అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14న ప్రా రంభిం చడం జరిగిందని అన్నారు. మొదట జిల్లాలో ఒక్కోమండ లాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆ ధార్ లాగే భూ దార్ నెంబర్ ను త్వరలో ఇవ్వబోతున్నామని, భూభారతి చట్టం అందరికీ ఉ పయోగపడేలా రూపొందించా మని స్పష్టం చేశారు. శుక్రవా రం రాష్ట్ర రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి మధ్యాహ్నం అది లాబాద్ లోని ఇందిరా ప్రియద ర్శిని స్టేడియంలో హెలిప్యాడ్ ద్వారా చేరుకొని అక్కడి నుండి భోరజ్ మండలం పూ సాయి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగా హన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు.ఈ సందర్భంగా మంత్రి రై తులనుద్దేశించి మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరి ష్కారానికి భూ భారతి ఎంత గానో ఉపయోగ పడుతుంద ని, రైతులకు తమ భూముల విషయంలో ఎలాంటి అపోహ లకు తావివ్వకుండా జవాబు దారితనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. ధరణి లో ప్రజా స మస్యల పరిష్కారం కాలేదని, ఈ ప్రజా ప్రభుత్వం భూ సమ స్యలను శాశ్వతంగా పరిష్క రించేందుకు భూ భారతి– 202 5 చట్టాన్ని తీసుకురావడం జరి గిందన్నారు. ఈ కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రి జిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధి త భూములు, ఆర్ ఓ ఆర్ మా ర్పులు,చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు త మ సొంత అవసరాలు, ఆడ పి ల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూము లను అమ్ముకోవడానికి గత ధ రణి–2020 తో ఎంతో ఇబ్బం దికరంగా ఉండేదని, ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభు త్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలి పారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రే షన్ ప్రక్రి య కొన సాగేదని ఆయన అ న్నారు. గతంలో ప్రభుత్వ స్థలా ల తో పాటు పార్ట్–బి లో శాశ్వ త పరిష్కారానికి కృషి చేయ డం జరుగుతుందన్నారు.ధరణి ఇబ్బందులను గుర్తించి తెలం గాణలో ఇందిరమ్మ ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసి ధరణిని బం గాళాఖాతంలో వేస్తామన్నమా టకు కట్టుబడి రైతులకు, అధి కారులకు సులభంగా అర్థం అ య్యేలా సామాన్య, గ్రామీణ ప్ర జల,రైతుల సమస్యలు పరి ష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభు త్వ కార్యాలయ చుట్టూ తిరగ కుండా గ్రామాల్లోనీ ప్రజల దగ్గ రకు అధికారులు వచ్చి సమ స్యల పరిష్కారానికి కృషి చే స్తారని తెలిపారు. భూ సమస్య ల పరిష్కారానికి రోజు కు రెం డు మండలాల చొప్పున అధి కారులు పర్యటిస్తున్నారని, ఈ నెల 30 వరకు



అవగాహన స దస్సులు నిర్వహించడం జరు గుతుందని ప్రజల్లో ఈ చట్టం పై పూర్తి అవగాహన కల్పించా ల న్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్, ఖానాపూ ర్ శాసనసభ్యులు పాయల శంకర్, వెడ్మభోజ్జు పటేల్ తది తరులు ప్రసంగించారు. గతం లో పాలకులు గ్రామాలలో కు టుంబాల మద్య,అన్నాదమ్ము ళ్ళ మద్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించా రని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలి పారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రై తు కు ఉన్న అనుబంధం తెలు స్తుందని, భూ భారతి అమలు తో రాష్ట్రంలోని 70 లక్షల మం ది రైతులకు మేలు జరుగుతుం దని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంద ని,భూమికి సంబంధించిన స మస్త సమాచారం అందుబా టులో ఉంటుందని అన్నారు. భూముల అమ్మకాలు, కొను గోలు సులభంగా జరుగుతా యన్నారు. సంవత్సరాల తర బడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరి ష్కారమవుతాయని, మీ భూ ముల సమస్యల పరిష్కారాని కి ఎవ్వరి దగ్గర పైరవీలకు పో వాల్సిన అవసరం లేదనీ, భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారి రాం కిషన్, సర్వే లాండ్ జ్యోతి బుద్ధ ప్రకాశ్, జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్సీ దండే విఠ ల్, శాసన సభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పూ సాయి లో నూతనంగా నిర్మిం చిన గ్రామ పంచాయితీ కార్యా లయాన్ని ప్రారంభించారు.



## భూభారతి చట్టం వల్ల పేద రైతులకు ఎంతో మేలు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** రైతుల పాలిట శాపంగా మారి న ధరణి పోర్టల్ ను రద్దు చేసి, దాని స్థానంలో భూ భారతి చట్టాన్ని అమలులోకి తేవడం పట్ల ప్రజలందరిలో హర్షం వ్య క్తం అవుతోందని, ఇది అన్ని వ ర్గాల ప్రజలకు శుభ సూచీకమ ని ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ప టేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మం డలం పూసాయి గ్రామంలో జరి గిన భూ భారతి అవగాహన స దస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం భూ కబ్జాలకు దిగుతూ అవినీతికి కేరాఫ్ అడ్ర స్ గా మారిందని,ధరణి పోర్టల్ పేరిట అనేక మంది అమాయ క, పేద ప్రజల భూములను లాక్కున్నారని అన్నారు. అనా డు జల్, జంగిల్, జమీన్ కోసం పోరుబాట పట్టిన కొమరం భీం ఆశయాలకు బిఆర్ఎస్ పదేళ్ల పాటు తూట్లు పొడిచిందని అ న్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని పే ర్కొన్నారు. నాడు ఆఫీసుల చు ట్టూ తిరిగిన ప్రజలకు నేడుభూ భారతి చట్టం వల్ల నేరుగా న్యా యం చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో చాలా వరకు భూ సమస్యలు ఉన్నాయనీ, వాటిని ప్రభుత్వం త్వరగా పరి ష్కరించేలా పకడ్బందీగా చర్య లు తీసుకోవాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్సీ దండె విఠల్, ఎమ్మె ల్యే పాయల శంకర్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, జిల్లా కలె క్టర్ రాజర్షి షా తదితర అధికా ర యంత్రాంగం, ఉన్నత అధికా రులు,ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

## మంత్రి పర్యటన నేపథ్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొనడానికి అదిలాబాద్ జిల్లాకు వచ్చిన మంత్రుల కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా జిల్లా ఎస్పీ అఖిల్ మ హజాన్ గట్టి పోలీసు బందోబ స్తు ఏర్పాటు చేశారు.ఆది లా బాద్ జిల్లాలో భూ భారతి అ వగాహన కార్యక్రమానికి విచ్చి న రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి, అదే వి ధంగా పంచాయతీ శాఖ మం త్రి ధనసరి అనసూయ (సీత క్క) కార్యక్రమం నేపథ్యంలో హెలిపాడ్ వద్ద, బోరజ్ మండ లం పూసాయి గ్రామం లో ఏ ర్పాటు చేసిన సభాస్థలి, గ్రామ పంచాయతీ భవనం, పూసా యి ఎల్లమ్మ మందిరం వద్ద పో లీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వయాన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆది లాబాద్ జిల్లా లో మంత్రుల కా ర్యక్రమం దృష్ట్యా ఫటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఆదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి, డీఎస్పీలు సిహెచ్ నాగేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## అమ్మాయిని వేధించిన వ్యక్తి అరెస్ట్

### ఆకతాయిలు జాగ్రత్త

### బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ అమ్మాయిని సోషల్ మీడియా వేదికగా వేధించిన వ్యక్తిని శుక్రవారం బోథ్ ఎస్సై ఎల్ ప్రవీణ్ అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందుకుర్తి గ్రామానికి చెందిన అలీమ్ బేగ్ అనే వ్యక్తి సోషల్ మీడియా ద్వారా అమ్మాయిని తరచుగా వేధించారని తెలిపారు. ఈ క్రమంలోనే రెంజల్ పోలీస్ స్టేషన్లో ఇదివరకే నాలుగు కేసుల తో పాటుగా రౌడీ షీట్ తెరవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 2023 సంవత్సరం డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ నందు 17 మోటార్ సైకిల్ వాహనాలను అలీమ్ బేగ్ నుండి రికవరీ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల సోషల్ మీడియా ద్వారా అమ్మాయిని వేధించడంతో అమ్మాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికను మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని అనవసర వాటికి స్పందించ వద్దని తెలిపారు. అలాగే ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తున్నట్లయితే తమకు సమాచారం అందించాలని చెప్పారు. చట్టపకారం కఠిన చర్యలు తీసుకుంటామని తప్పుడు చర్యలకు తప్పదు ముల్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి...

గ్రా మ పంచాయతీ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇందిర మ్మ నమూనా గృహాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. అనం తరం దస్నాపూర్ లో నూత నంగా నిర్మిఃచిన వృద్ధాశ్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం దస్నాపూర్ లో బా లసదనం నూతన భవన నిర్మా ణానికి భూమి పూజ చేసి పను లను మంత్రి సీతక్క ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సీతక్కతో పాటు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎమ్మెల్సీ దం డేవిటల్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పలువురు అధికారులు వివిధ పార్టీల నాయకులు పా ల్గొన్నారు.

# కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూరు మండల కేంద్రంలో ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి గ్రామ శివారులో నిర్వహించిన రజతోత్సవ సభ పోస్టర్ ను శుక్రవారం రాత్రి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## సిఎస్ఐ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలు

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 18** (ప్రజా జ్యోతి):మానవాళి కోసం కరుణామయుని త్యాగమే గుడ్ ఫ్రై డే సందేశమని జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం అని లక్షెటిపేట సిఎస్ఐ చర్చి ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవ ఎస్.డేవిడ్ పాల్ తెలిపారు. శు క్రవారం సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రై డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తును సిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే గా ఆ తర్వాత ఆయన పునరుజీవించిన ఈస్టర్ సండే రోజున నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ రెండు రోజులు మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘట్టాలు అని పేర్కొన్నారు. మానవాళి పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ శత్రువుల పట్ల క్షమాపణ ఆకాశమంతటి సహనం అవధులు లేని త్యాగం ఇవన్నీ తన జీవితం బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని తెలియజేశారు.ఈ గుడ్ ఫ్రైడే వేడుకల్లో చర్చి సభ్యులు సంఘస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.

## మంచంపై నుండి పడి వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట ,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** లక్షెట్టిపేట పట్టణం అంగడి బజార్ కు చెందిన నౌసర్ అలీ అనే 42సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశాత్తు నిద్రలో మంచంపై నుండి పడి మృతి చెందినట్లు ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు... మృతుడు నిన్న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి తిని పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి మంచం పైనుండి కింద పడి నుదిటి పై రక్తపు గాయం ఉండగా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడు లావుగా ఉండటంతో ప్రమాదవశాత్తు మంచంపై నుండి పడిపోయి చనిపోయినట్లు మృతుడి భార్య నుర్జాన్ భేగం పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆదేశాలనుసారంగా శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈస ,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ జిల్లా యువజన కార్యదర్శి ఎండి జుబైర్ మండల యువజన అధ్యక్షులు పెట్టం విష్ణు కళ్యాణ్ ,నియోజకవర్గ యువజన కార్యదర్శి మంతెన శివ పట్టణ అధ్యక్షులు సింగారపు శ్రీధర్ మాజీ డిప్యూటీ సర్పంచ్ ఆదం ఖాన్ సీనియర్ నాయకులు ముడిమడుగుల సురేష్ సీనియర్ నాయకులు కోరాల శంకర్ దాదా మాజీ వార్డు సభ్యుడు సింగరావు రఘు లబ్దిదారుడునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 38000 రూపాయలు ఇవ్వటం జరిగింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో నీలాయపల్లి గ్రామ పంచాయతీ వడ్డెర కాలనీకి చెందిన పోలవేణి రవీందర్ కొడుకు గత 6 నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకున్నాడు. బీద కుటుంబానికి చెందిన వీరికి ఆర్థిక చేయూత ఇవ్వడానికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి చెక్కు31,000/-మంజూరు అయ్యింది. శుక్రవారం రోజున ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మాదారం లో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ సూరం రవీందర్ రెడ్డి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, మాజీ సింగిల్ విండో వైస్ ఛైర్మన్ సూరం దామోదర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు రామారావు, మాదారం జిపి ఫ్లోర్ లీడర్ కృష్ణపెల్లి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు గొర్లపల్లి బానేష్, వీరయ్య పల్లి జిపి మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, నీలాయపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొలమేని తిరుపతి తదితరు పాల్గొన్నారు.



## అర్హులందరికీ న్యాయం చేయాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలంలోని కేకే ఓపెన్ కాస్ట్ నిర్వాసిత గ్రామం దుబ్బగూడం గ్రామంలో అర్హులందరికీ ఇంటి స్థలం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించి న్యాయం చేయాలని అధికారులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలోపు పునరావాస కాలనీలో అన్ని ఏర్పాట్లతో పాటు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని శుక్రవారం తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ మరియు మాజీ జెడ్పిటిసి వర్యులు శ్రీ కారుకూరి రాంచందర్ ఆదేశానుసారం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన అవునూరి రాకేష్ తండ్రి భానేష్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెట్టం రాజలింగు, చింతం స్వామి, బెడద రాజ్ కుమార్, బత్తుల కుమారస్వామి, కందుల శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వివాహ వేడుకలో పాల్గొన్న గజానంద్ నాయక్

నార్నూర్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ రాథోడ్ సావిత్రి రమేష్ ల కుమార్తె వివాహంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. నూతన వధు వరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్, %జుఖుం\% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ జడ్పీటీసీ బీరుజులాల్,చౌహాన్ యశ్వంత్ రావుల, ధర్మేందర్ ఆడే, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, చైర్మన్ దిగంబర్ ఆడే, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, బాలాజీ కాంబ్లె, డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావ్, దయరాం పవార్, బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి రాథోడ్, బాలాజీ



జాదవ్, బిక్కు చౌహాన్, ఫకీరా నాయక్, శివాజీ పటేల్, నూర్ సింగ్ చౌహాన్ ప్రకాష్ సుభాష్, బాణోత్ సూర్ సింగ్, మాజీ సర్పంచ్ విష్ణు, లోఖండే చంద్ర శేఖర్, రాథోడ్ దత్తరామ్, రాథోడ్ శివాజీ, ఫేరోజ్ ఖాన్, ప్రేమ్ సింగ్, ప్రకాష్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కొమురం భీమ్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించండి

## మంత్రి పొంగులేటికి విన్నవించిన తుడుందెబ్బ

## రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల సమీపంలో ఉన్న కొ మరం భీమ్ కాలనీ లో నివాసముంటున్న ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీన ర్ గోడెం గణేష్ డిమాండ్ చేశా రు. ఈ మేరకు శుక్రవారం భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొనేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఇంటి స్థలాలకు పట్టాలు, కరెం టు, నీరు, విద్య, వైద్యం, సౌక ర్యాలు కల్పించాలని కోరుతూ అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్ లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తు డుందెబ్బ నాయకులు మే మో రాండం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ ఏడు ద శాబ్దాలు గడిచిపోయినప్పటికీ ఇప్పటికీ ఆదివాసులకు కూ డు, గూడు, గుడ్డ కల్పించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీ నుండి చూస్తే జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ, ఐటీ టవ ర్స్, ట్రాన్స్కో కార్యాలయాలకు కరెంటు కనబడు తాయి కానీ ఆదివాసీలకు మాత్రం కరెంటు లేదు, రాదు అని అన్నారు. ఆదివాసీలు రాత్రి సమయంలో పాములు, తేళ్ళు విష సర్పాల బారిన పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ కాగడాలు, దివిటీలు క్యాండిల్స్ నెగడుతో గ్యా స్ బత్తి కందిలిలతొ ఆదివాసీ లు బ్రతుకులు వెలదీస్తు వస్తు న్నారని అన్నారు. తాము ఆదివాసులుగా పుట్టడం నేరమా, ఆదివాసీలుగా మేము ఏం నే రం చేశాం, మాకు ఎందుకు ఈ శిక్ష, ఈ సమాజంలో మేము మనుషులం కాదా అని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కొమరం భీం కాలనీలో నివశిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థ లాలకు పట్టాలు, నీళ్లు,కరెంటు విద్య, వైద్య సౌకర్యాలు కల్పిం చి ఆదివాసిల బ్రతుకులో చీకటినీ పారదోలి ఆదివాసీల బ్ర తుకుల్లో వెలుగులు నింపాలని కోరారు.




# ఏసీబీకి చిక్కిన నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్

## బాధితుని ఫిర్యాదు మేరకే తని ఖీలు.

## సీసీసీ ఎస్సై సుగుణాకర్ పై ఏసీబీ కేసు నమోదు

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మంచిర్యాల ప్రాంతాలలో సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణా కర్ శుక్రవారం ఏసీబీ వలకు చిక్కారు. ఏసీబీ డిఎస్పి విజ య్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత జనవరి 25 న నమోదు చేసిన ఒక కేసు విష యంలో రూ. 2లక్షలు సీజ్ చే యడం జరిగిందని, అనంతరం బాధితుడు ప్రభంజన్ ఏప్రిల్ నాలుగవ తేదీన కోర్టు నుంచి ఆర్డర్ తీసుకొని వచ్చి ఎస్సై సు గుణాకర్ ను డబ్బులు తిరిగి ఇ వ్వాల్సిందిగా కోరారు. తిరిగి డబ్బులు చెల్లించకుండా బాధి తుని స్టేషన్ చుట్టూ తిప్పుతుం డటంతో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించినట్లు తెలిపారు. గ త ఏప్రిల్ 10వ తేదీన డబ్బు లు చెల్లి స్తానని ఎస్ ఐ స్టేషన్ కు పిలిపించి రూ. 50వేలు మాత్రమే ఉన్నాయని వాటిని తీసుకొని వెళ్లాల్సిందిగా బాధి తున్ని ఒత్తిడి చేసేప్పుడు ఎస్సై మాట్లాడిన మాటలను రికార్డు చేసుకొని ఏసీబీకి అంద జేశార న్నారు. బాధితునికి డబ్బులు చెల్లించకుండా, సొంతానికి విని యోగించుకున్న అందుకు కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ డిఎ స్పి విజయ్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు స్వామి,కిరణ్ పాల్గొన్నారు.




విలేకరులతో మాట్లాడుతున్న ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్



# అదిలాబాదులో విలేకరులకు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో పేదలతో పాటు మీడియా మిత్రులకు ఊరిస్తూ వస్తున్న ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలని అదిలాబా ద్ ఎంపీ గోడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశా రు. శుక్రవారం బోరజ్ మండ లంలోని పూసాయి గ్రామంలో భూభారతి అవగాహన సద స్సుకు హాజరై మాట్లాడారు. అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాలు లేవని, ప్రజల సమస్య లను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చే మీడియా మిత్రులకు సై తం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ, రైతు భరో సా పూర్తిస్థాయిలో అమలు కా లేదని, వాటిని రైతులకు అం దేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆదిలాబాద్ లో కొమరం భీం కాలనీలో ఉ న్న గిరిజనులకు వసతులు క ల్పించాలని కోరారు. జొన్న పం టను మద్దతు ధరతో కొనుగో లు చేసేందుకు కేంద్రాలు ఏర్పా టు చేసిన కొనుగోళ్ళకి ఆంక్షలు విధించడంతో రైతులు విక్ర యించుకోలేని పరిస్థితి ఏర్ప డిందని, కొనుగోళ్లపై ఉన్న పరి మితిని పెంచితే రైతులకు మే లు జరుగుతుందని అన్నారు. దీనికి స్పందించిన మంత్రి పేద లతో పాటు మీడియా మిత్రుల కు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా కృషి చేస్తానని అన్నా రు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్‌ను సందర్శించిన మంత్రులు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి) భూభారతి అవగాహన సద స్సులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పర్యటను వచ్చిన రెవె న్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆదిలాబాద్ ప ట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సంద ర్శించారు. వారికి కంది శ్రీనివా స రెడ్డి పార్టీ శ్రేణులతో కలసి ఘన స్వాగతం పలికారు. పూల బొకేలందించి శాలువాతో స త్కరించారు. అనంతరం తేనీ టి విందు తీసుకుని అనంతరం తిరిగి మంత్రి పొంగులేటి కి హె లీప్యాడ్ వద్ద వీడ్కోలు పలికా రు.

# హెలీ ప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి) భూభారతి అవగాహన సద స్సులో భాగంగా రెవెన్యూ శా ఖా మంత్రి పొంగులేటి శ్రీని వా స రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటను వచ్చారు. మంత్రులకు హెలీప్యాడ్ వద్ద అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పూల మొ క్కలు అందించి ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మంత్రి ని శాలువాలతో సత్కరించారు. అనంతర్ సదస్సు జరిగే ప్రాం తానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులతో కలిసి కారులో ప్ర యాణించారు.





## ఇండియా గూగుల్ మేనేజర్‌ని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సత్రం ఇన్చార్జ్ సంతోష్

బాసర ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం ఇండియా గూగుల్ మేనేజర్ శ్రీ చైతన్య మహిష్కర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు వీరు అనంతరం ఆర్యవైశ్య అన్నదాన సత్రాన్ని సందర్శించారు వీరికి ఆర్యవైశ్య సత్రం ఇన్చార్జి గాదేవార్ సంతోష్ మరియు గణేష్ ఘనంగా శాలువా కప్పి సన్మానించి భగవద్గీత పుస్తకాన్ని అందించారు వీరి వెంట సంతోష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టం ను అమలు పరచడంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఆ చట్టం పట్ల ముందు గా ప్రజలకు అవగా హనను కల్పిస్తుంది. ప్రజలకు ఈ చట్టం పట్ల అవగాహన క ల్పించేందుకు గ్రామీణ ప్రాంతా లలో ప్రత్యేక సదస్సులను ఏ ర్పాటు చేస్తోంది. ఇందులో భా గంగా గత 14న అంబేద్కర్ జ యంతి సందర్భంగా రాష్ట్రంలో ప్రారంభించిన భూభారతి చట్టం ను ప్రారంభించిన ప్రభు త్వం దాని ని ప్రజలకు అవగా హన కల్పించేందుకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, స మాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి ఆదిలాబాద్ జిల్లా కు వచ్చారు. కొత్తగా ఏ ర్పడిన అదిలాబాద్ జిల్లాలోని బోరజ్ మండలం పూసాయి గ్రామంలో ఏర్పాటు చేసిన అవ గాహన సదస్సులో మంత్రి పా ల్గొన్నారు. ముందుగా మంత్రి 1.30 గంటలకు ఆదిలాబాద్ చేరుకోవాల్సి ఉండగా దాదాపు రెండున్నర గంటలకు ఆదిలా బాద్ కు ప్రత్యేక ఎలీపాడ్ ద్వా రా చేరుకున్నారు. స్థానిక ఇంది రా ప్రియదర్శని స్టేడియంలో ఏ ర్పాటు చేసిన ఎలి పాడ్ వద్ద మంత్రి పొంగులేటి కి జిల్లా కలె క్టర్ రా జర్షి షా, ఎస్పి అఖిల్ మహాజన్ లు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతిం చారు. అక్కడి నుండి నేరుగా మంత్రి పొంగులేటి బోరజ్ మం డలంలోని పూసాయి గ్రామా నికి చేరు కున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న జిల్లా ఇం చార్జ్ మంత్రి సీతక్క, ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ గ్రామస్తులు మంత్రికి ఘ న స్వాగతం పలికారు.

# చరిత్రకు సజీవ సాక్ష్యాలు

10 నుండి 50 వేల సంవత్సరాల క్రితం ఆనవాళ్లుగా గుర్తింపు

ఆదిమా మానవుల ఆయుధ గారం ఆనవాళ్లు లభ్యం

మైక్రోలితిక్స్ సూక్ష్మ రాతి రాళ్లు కొంకన్న గుట్ట ప్రాంతంలో

చరిత్ర పరిశోధకులకు ఈ ప్రాంతంలో విలువైన సమాచారం

పొచ్చెర వాగు ప్రాంతంలోనూ లక్షల ఏళ్లనాటి ఆనవాళ్లు

ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వాళ్లు దృష్టి సారించాలి

గత కాలపు ఆదిమ చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను కాపాడుకుందాం

ఒకవైపు విధి నిర్వహణ మరోవైపు చరిత్ర ఆనవాళ్లను వెలికితీత

ఈ బోథ్ ప్రాంతనికి కొన్ని లక్షల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లుగా తెలుస్తుంది

బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్



**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ సమీపంలోని తూర్పు దిక్కున గల కొంకన్న గుట్ట ప్రాంతం ఈ అటవీ ప్రాంతంలో గురువారం బోథ్ ఎఫ్ఆర్ఓ తన బృందంతో కలిసి అడవిని పరిశీలించే క్రమంలో చరిత్రకు సంబంధించిన పలు ఆనవాళ్లు లభ్యమైనట్లుగా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ప్రణయ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో లక్షల సంవత్సరాల క్రితం నుండి ఆదిమ మానవుడి అలజడి నివసించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అలాగే కొంకన్న గుట్ట మధ్యలో సూక్ష్మ రాతి మధ్య రాతియుగ కాలంకు చెందినవిగా కావచ్చు అని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అవి దాదాపుగా మొనదేలిన అత్యంత చురుకైన చాకు లాంటి రాళ్లు అనేకంగా ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పొచ్చర జలపాతం చుట్టుపక్కల సైతం లక్షల ఏళ్ల నాటి ఆదిమ కాలసమాజం వాళ్లు వాడి ఉండవచ్చని నేటికీ భద్రంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి ఆనవాళ్ళతో చరిత్ర పరిశోధకులకు ఎంతగానో సమాచారం ఉపయోగపడుతుందని చెప్పారు. వీటివల్ల పాఠశాలలో చదివే విద్యార్థులకు పరిశీలన నిమిత్తం చరిత్ర పాఠ్యాంశాల్లో భాగంగా ఆ ప్రాంతాలకు తీసుకు వెళ్లడం మూలంగా అప్పటి సమాజం గురించి కొంతవరకు చరిత్ర పట్ల అవగాహన జీవన విధానం బోధపడుతుందని పేర్కొన్నారు. ఏదేమైనా గత కాలపు చరిత్రను కాపాడుకొని పదిలంగా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలోని ఆనవాళ్లు ఏ కాలానికి సంబంధించినవి అనే విషయం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పురాతత్వ శాఖ వాళ్లు చొరవ తీసుకొని పరిశోధన చేయాలని కోరారు. ముఖ్యంగా చరిత్ర పట్ల ఉచ్చుకత ఉన్న ప్రతి వ్యక్తి పరిశీలించవచ్చని తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టంను వెనక్కు తీసుకోవాలి




## నల్ల బ్యాడ్జీలతో నిరసన

## దేశ అత్యున్నత న్యాయస్థానమే అనుమానాలు వ్యక్తం చేసింది

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని జామ,గుల్జార్, బిలాల్, మహమ్మదియా మసీదు లో శుక్రవారం వక్ఫ్ చట్టం వెంటనే వెనక్కు తీసుకోవాలని ముస్లింలు నమాజ్ అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు ఇటీవల చట్టంపై మాట్లాడుతూ ఆమోదించబడిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 కు తమ వ్యతిరేకతను వినిపించారు. ఈ నిరసన, వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ హక్కులపై కొత్త చట్టం యొక్క చిక్కుల గురించి నివాసితులలో పెరుగుతున్న ఆందోళనలను ప్రతిబింబిస్తుందని, ఈ చట్టం వక్ఫ్ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. సుప్రీం కోర్టు సైతం ఈ చట్టం పట్ల పలు సందేహాలను లేవనెత్తడం తో పాటు ఇది ముమ్మాటికీ ఒక వర్గ ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం వంటిదే నని ఆర్టికల్ 26 ప్రకారం భారత దేశ మైనారిటీ ల యొక్క మత సంస్థలు, వాటి ఆస్తుల పరిరక్షణ, వారి విద్యాసంస్థల ఏర్పాటు కు పూర్తిగా రక్షణ ఉంటదని హామీ ఇస్తుంది. ఈ నూతన వక్ఫ్ సవరణ చట్టం ముమ్మాటికీ ఆర్టికల్ 26 ను ఉళ్ళంఘిస్తుంది కావున ఈ చట్టం వెనక్కు తీసుకోవాల్సిందేనని తమ నీరసనను తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మౌలానా అఖీల్ అహ్మద్, మాజీదుద్దీన్,అబ్దుల్ అలీ, ఫయీమ్ లతో పాటు మైనారిటీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.